ప్రజాశక్తి
శనివారం 21 జనవరి 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

గృహ నిర్మాణాలు వేగవంతం

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-పొదిలి

జగనన్న కాలనీల లబ్ధిదారులందరూ గృహ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఆ దిశగా లబ్ధి దారులకు అవసరమైన సదు పాయాలు కల్పించి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పొదిలి ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. తొలుత జగనన్న కాలనీ లేఅవుట్-1లో గృహ నిర్మాణాల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లా డారు. నిర్మాణాలు పూర్తయిన రెండు గృహాల లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులకు అనుగుణంగా విద్యుత్ సదుపాయం, నీటి సరఫరా లేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజులలో శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ సరఫరా జరిగేలా పనులను పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. 4, 5 బ్లాకుల్లో నీటి సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన పైపులైను ద్వారా సరఫరా నీరు సరఫరా చేసేలా నిర్మాణాలు చేపడ తామన్నారు. గృహ నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. లబ్ధిదారులందరినీ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్చి

▶ 2లో



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

'తెల్ల'బోయిన మిర్చి

- నాసిరకం పంట దిగుబడి
- పడిపోయిన ధర
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మిర్చి ధర పతనం కావడంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొన్నటి వరా మిర్చి ధర క్వింటా రూ.20 నుంచి రూ. 30 వేలు పలికింది. అంతలోనే అమాంతంగా పడిపోయింది. ప్రస్తుతం రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు పలుకుతోంది. అసలే అననుకూల పరిస్థితుల మధ్య అధిక పెట్టుబడులు పెట్టి అల్లాడుతున్న రైతులు ధర పతనం కావడంలో ఆత్మహత్యలే శరణ్య మంటున్నారు. తుఫాన్ ప్రభావంలో పూత, పిందె రాలి రాలిపోయింది. అనంతరం తెగుళు మరింత ఇబ్బంది పెట్టాయి. తెగుళ్ల బారీ నుంచి పంటలను కాపాడుకునేందుకు ఖరీమైన మందులు పిచికారీ చేశారు. మిర్చి సాగుకు ఎకరాకు రూ. 75 వేల నుంచి రూ.లక్ష వరకూ రైతులు ఖర్చు చేశారు. అయితే ఎకరాకు 3 నుంచి 5 క్వాంటాళ్ల లోపే దిగుబడి వచ్చింది. దిగుబడి వచ్చిన మిర్చి కాయలు తెల్లగా మారాయి. మొన్నటి వరకూ తెల్లగాయలు క్వింటా రూ. 10 నుంచి రూ. 12 వేల వరకూ కొనుగోలు చేశారు. ఇప్పుడు రూ. 5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. దీంతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఐనముక్కులకు చెందిన వెంకటరామరెడ్డి అనే రైతు ఏడు ఎకరాల్లో మిర్చి సాగు చేశాడు. రూ. 5లక్షలు పెట్టుబడి రూపంలో ఖర్చు చేశారు. ఐదు ఎకరాల్లో కలిపి 20 క్వింటాలకు మించి దిగుబడి రాలేదు. దానికి తోడు గిట్టుబాటు ధర కూడా లేదు. తీవ్రంగా నష్టపోయానని వెంకటరామిరెడ్డి వాపోయాడు. దానయ్య అనే రైతు ఆరు ఎకరాల్లో మిర్చి సాగు చేశాడు. ఆయనకు 20 క్వింటాళ్ల మించి దిగుబడి రాలేదు. దీంతో అప్పులపాలు అయ్యాయని అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని దానయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



తెల్లగా వచ్చిన మిర్చి

ఇళ్లెప్పుడిస్తారో..?

- టిడ్కో గృహాల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు
- నెరవేరని అధికారుల హామీ
- మార్చిలో ఇస్తామంటూ నేతల కొత్తపాట
- మంజూరు కాని బ్యాంకు రుణాలు
- ఉచిత ఇళ్ల నిర్మాణంలోనూ అలసత్వమే



చింతల వద్ద నిర్మాణంలోఉన్న టిడ్కో గృహాలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వినాయకుడి పెళ్లెప్పుడంటే రేపు అన్న సామెతాగా ఉంది ఒంగోలు నగరంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల పరిస్థితి. ఇళ్లు లేని పేదల కోసం జిప్లస్- 3 పద్దతిలో టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లు లబ్ధిదారులకు ఎప్పుడు అప్పగిస్తారనే విషయంపై స్పష్టత కరువైంది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణాలు పూర్తి చేసి గత ఏతేడాది డిసెంబర్ 25నాటికి లబ్ధిదారులకు ఇస్తామని అధికారులు ప్రకటించారు. ఆ ప్రకటన ఆచరణకు నోచలేదు. కనీసం పెద్ద పండుగ సంక్రాంతికి అయినా ఇళ్లు ఇస్తారని ఎదురు చూసిన లబ్ధిదారులకు నిరాశే మిగిలింది. ఈ నేపథ్యంలో మార్చిలో ఇళ్లు ఇస్తామని ఇటీవల ఎమ్మెల్యే బాలినేని ప్రకటించారు. ప్రస్తుతం ఒంగోలు నగరంలోని నిర్వహిస్తున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు బాలినేని ఇదే హామీని ఇస్తు న్నారు. ఎమ్మెల్యే హామీ మార్చి నాటికైనా నెరవేరుతుందా..?లేదా..? చర్చ లబ్ధిదారుల్లో జరుగుతోంది. వాస్తవాలను పరిశీలిస్తే మార్చికి కూడా ఇళ్లు అప్పగించేందుకు అనేక అవరోధాలు ఎదురయ్యే పరిస్థితి ఉంది.

మూడు కేటగిరిల్లో నిర్మిస్తున్న ఈ ఇళ్లలో 300 చదరపు అడుగుల ఇళ్లను ప్రభుత్వమే పేదలకు ఉచితంగా నిర్మిస్తుంది. 360, 420 చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఇళ్లకు బ్యాంకు రుణం పొంది నిర్మించాల్సి ఉంది. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపడం లేదు. బ్యాంకు రుణాలు మంజూరు కాకుండా, ఇళ్లను గ్రౌండింగ్ చేయకుండా మరో రెండు నెలల్లో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎలా అప్పగిస్తారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టిడ్కో లబ్ధిదారులు చింతల, కొప్పోలు వద్ద ఉన్న స్థలాల్లో 4,128మంది ఉన్నారు. వీరిలో 300 చదరపు అడుగులు ఇళ్లకు సంబంధించి ఉచిత ఇళ్ల లబ్ధిదారులు 2,544 మంది ఉన్నారు. బ్యాంకు లోన్ల కోసం దరఖాస్తు చేసిన వారు 1,584 మంది ఉన్నారు. వీరిలో కేవలం 416 మందికి మాత్రమే బ్యాంకులు రుణాలు ఇచ్చాయి. ఇంకా 1,168మందికి బ్యాంకు రుణాలు మంజూరు చేయాల్సిఉంది. ఆ డబ్బులు నిర్మాణ సంస్థలకు చెల్లిస్తేనే వారు పని పూర్తి చేసే అవకాశం ఉంది. కొప్పోలు వద్ద నిర్మాణంలో ఉన్న ఇళ్లలో ఏ ఒక్కదానికి బ్యాంకర్లు రుణం ఇవ్వకపోవడం గమనార్హం. ఇక్కడ లీగల్ ఒపినియన్ పేరుతో బ్యాంకర్లు రుణాలు ఇవ్వకుండా తాత్సారం

▶ 2లో



దామచర్ల జనార్ధన్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు

అట్టహాసంగా 'దామచర్ల' జన్మదిన వేడుకలు

▶ 5లో

జగన్‌తోనే 'వెలిగొండ' సాధ్యం

- నిర్వాసితులకు త్వరలో ప్యాకేజీ
- అర్హత కలిగిన వారికి అన్యాయం జరగదు
- మంత్రి ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-పెద్దారవీడు

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడం సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. నిర్వాసితులకు ప్యాకేజీ ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోందని చెప్పారు. మండల పరిధిలోని దేవరాజు గట్టులో సచివాలయ కన్వీనర్ల సమావేశం వైసిపి మండల కన్వీనర్ పొలిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలిగొండ కోసం త్యాగం చేసిన నిర్వాసితుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. ఆ గ్రామ వాసిగా ఏ చిన్న ఆధారం ఉన్నా ప్యాకేజీ ఇవ్వనున్నట్లు తెలిపారు. కలెక్టర్, స్పెషల్ కలెక్టర్లకు తాను ఇదే విషయం చెప్పానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని నిర్వాసితులకు ధైర్యం

▶ 2లో

ఇళ్లెప్పుడిస్తారో..?

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ప్రభుత్వం 300 చదరపు అడుగుల్లో ఉచితంగా నిర్మించే ఇంటి నిర్మాణ వ్యయం రూ.6.55 లక్షలు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.1.55 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5.05 లక్షలు, లబ్ధిదారుని వాటా ఒక్క రూపాయి. 360 చదరపు అడుగుల ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.7.55 లక్షలు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2.65లక్షలు. లబ్ధిదారుని వాటా రూ.25 వేలు. బ్యాంకు రుణం రూ.3.15 లక్షలు. 420 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.8.55 లక్షలు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.55 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2.90 లక్షలు. లబ్ధిదారుని వాటా రూ.50 వేలు, బ్యాంకు రుణం రూ.3.65 లక్షలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాలు, లబ్ధిదారుని వాటాల చెల్లింపులు జరిగినా బ్యాంకు రుణాలు మాత్రం 70 శాతం ఇళ్లకు మంజూరు కాలేదు. బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించి పనులు వేగవంతం చేసే దిశగా ప్రభుత్వ చర్యలు కూడా లేవు. ఈనేపథ్యంలో 360, 420 చదరపు అడుగుల ఇళ్ల నిర్మాణం డోలాయమానంలో పడింది. ఈవిషయాలను పక్కన పెట్టి నేతలు మార్చిలో ఇళ్లు ఇస్తామని ప్రకటనలు చేయడం విశేషం.

మరో వైపు బ్యాంకులు ఇప్పటి వరకు మంజూరు చేసిన రుణాలకు వడ్డీ కట్టాలని లబ్ధిదారులను వేధిస్తున్నారు. ఇళ్లు చేతికి ఇవ్వకుండా వడ్డీ ఎలా కట్టాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. 1,584మందికి బ్యాంకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా అందులో 416 మందికి బ్యాంకర్లు కొంత మేర బ్యాంకు రుణం ఇచ్చారు. ఆ డబ్బుకు వడ్డీ కట్టాల్సి రావడంతో వారి నిబంధనల ప్రకారం రుణం మంజూరు అయినప్పటి నుంచి వడ్డీ కట్టాల్సిందేనని తెగేసి చెబుతున్నారు. దీంతో చేసేదేమి లేక వారు వడ్డీలు కడుతున్నారు. అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ప్రస్తుతం ఉంటున్న ఇంటి అద్దెతోపాటు చేతికి అప్పగించని టిడ్కో ఇళ్ల వడ్డీ అదనపు భారంగా మారింది.

ఉచిత ఇళ్లయినా ఇస్తారా?

చింతల, కొప్పోలు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో ఉచిత ఇళ్ల లబ్ధిదారులు 2,544 మంది ఉన్నారు. వీరికి ఇళ్లు నిర్మించి అప్పగించడానికి ఎలాంటి అడ్డంకులు లేవు. అయితే ఈ ఇళ్లను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా నాన్చుతున్నారు. ఉచిత ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటా రూ.1.55లక్షలు పోను మిగిలిన రూ.5.05 లక్షలు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా నిర్మాణ సంస్థలకు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. దీంతో ఉచిత ఇళ్ల నిర్మాణాలు కూడా నత్తనడకనే సాగుతున్నాయని తెలిసింది. చింతల వద్ద 4 బ్లాకులు, కొప్పోలు వద్ద మూడు బ్లాకుల్లో అస్సలు ఇప్పటి వరకు పనులే ప్రారంభం కాలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం.

గత ప్రభుత్వ హాయంలో 70 శాతం పనులు పూర్తి అయిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఆపని చేయకుండా గతంలో జరిగిన పనికే మెరుగులు దిద్దుతూ యంత్రాంగం కాలయాపన చేస్తున్నట్లు పనులు జరుగుతున్న తీరు చూస్తుంటే అర్ధమవుతోంది. ఆర్థిక పరమైన విషయాలకు వస్తున్న అవరోధాలను అధిగమించకుండా లబ్ధిదారులకు ఇళ్లను రేపిస్తాం, ఎల్లుండిస్తామని చెప్పడం వారిని మభ్యపెట్టడమే అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని చింతల, కొప్పోలు వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్ల పై ఉన్నతస్థాయి సమీక్ష జరపాలని ప్రతిపక్ష పార్టీలు కోరుతున్నాయి.

నేడు దోర్నాలలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాలలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఫంటా రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. దోర్నాల సచివాలయం-2 పరిధిలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారన్నారు. మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

గృహనిర్మాణాలు వేగవంతం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కెరీర్ గైడెన్స్ క్లాసులను విద్యార్థులకు బోధిస్తున్న తీరును ఎంఇఒ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ తారావాణి, ప్రధానోపాధ్యాయలు రంగయ్య సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పొదిలి -4 సచివాలయాన్ని సందర్శించారు. రీసర్వే, ఫీల్డ్ ప్యూరిఫికేషన్ నిర్వహిస్తున్న తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాల్య వివాహాలు జరుగకుండా సచివాలయ సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు, హౌసింగ్ పీడీ పేరయ్య, కనిగిరి ఆర్‌డిఒ సందీప్ కుమార్ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి సాయి కుమార్, నగర పంచాయతీ కమిషనర్ జోసెఫ్, ఎంపిడిఒ శ్రీకష్ణ, తహశీల్దారు భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్‌తోనే 'వెలిగొండ' సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుని అందజేస్తున్నట్లు తెలిపారు. వివక్ష లేని పాలన గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం చంద్రబాబు చేసింది ఏమీ లేదన్నారు. పాఠశాలలు, వైద్యశాలలు, సచివాలయాలు, ఆర్‌బికె కేంద్రాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇప్పుడు రహదాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇంటింటికీ కృష్ణా జలాలను అందించేందుకు 2,000 కోట్లతో పనులు జరుగుతున్నా యన్నారు. తామెక్కడా అవినీతికి, భూ ఆక్రమణలకు పాల్పడలేదన్నారు. టిడిపి నేతల భాగోతం చెప్పదల్చుకుంటే చాలా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలన సాగుతోందని, ప్రజలకు వాలంటీర్లతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కలిసి వివరించాలన్నారు. గత ప్రభుత్వానికి... వైసిపి ప్రభుత్వానికి గల తేడాను వివరించాలన్నారు. తమలో ఎన్ని గ్రూపులున్నా ఎన్నికల నాటికి కలిసి నడుస్తామన్నారు. వైసిపిని ఎదుర్కొనలేకనే టిడిపి- జనసేన ఒక్కటవుతున్నాయన్నారు. ఆ ఇద్దరే కాదు... ఇంకెందరు కలిసినా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోలేరన్నారు. టిడిపి నేత లోకేష్ పాదయాత్రతో ప్రజల్లోకి రావాలని చూస్తున్నారన్నారు. పాదయాత్ర చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పాదయాత్రల ద్వారా ప్రజల మనసును ఆకట్టుకున్నది ఒక్క వైఎస్‌ఆర్ కుటుంబం మాత్రమే అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి బెజవాడ పెద్దగురవయ్య, జడ్‌పిటిసి యేర్వ చలమారెడ్డి, యర్రగొండపాలెం ఎఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ దూదేకుల కాశయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల కోఆప్షన్ సభ్యులు, వైసిపి సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్‌డే

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

కలెక్టర్ ఆదేశాల ప్రకారం హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు శుక్రవారం చిన్న దోర్నాల హౌసింగ్ కాలనీని సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. కొందరు హౌసింగ్ లబ్ధిదారులు బిల్లు రావటం లేదని తెలపడంతో హౌసింగ్ అధికారులతో మాట్లాడి బిల్లులువచ్చే ఏర్పాటు చేయాలని హౌసింగ్ ఏఈని ఆదేశిం చారు. జగనన్న ఇల్లు నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు. చిన్న దోర్నా ల డంపింగ్ యార్డ్‌ను పరిశీ లించారు. చిన్న దోర్నాల సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సూచనలు ఇచ్చారు. దోర్నాల సచివాలయం వన్ టూలను తనిఖీ చేశారు. రెండు సచివాలయంలో రికార్డులను పరిశీలించి సూచనలు ఇచ్చారు.



శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

శివరాత్రికి ఏర్పాట్లను పూర్తి చేయాలి: మంత్రి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ప్రముఖ ప్రసిద్ధి ఆలయాలలో ఒకటి అయిన త్రిపురాంతకేశ్వరస్వామి శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి ఆయాలయాలో ప్రతి ఏటా మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని బాల త్రిపుర సుందరి దేవి ఆలయ సమావేశపు హాలులో మండల తహశీల్దార్ విడుదల కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఏ విధమైన ఏర్పాట్లు చేయాలో ఆయా ఏర్పాట్లను ఉత్సవాలు మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని ఆయా శాఖలకు చెందిన అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించినా సహించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు. సిపిఐ నాయకులు శ్రీనివాస్ మంత్రిని సాగర్ కాలువపై బ్రిడ్జి గురించి అడుగగా రూ.8 కోట్లతో ప్రతిపదనలు పంపించామని తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లపై జరిగే రెండో సమావేశం నాటికి అధికారులు ఏయే ఏర్పాట్లు చేయాలో ప్రణాళికలను సిద్ధం చేసుకొని వచ్చే సమావేశానికి హాజరు కావాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, ఛైర్మన్ పద్మజ మల్లికార్జున, సర్పంచ్ పొన్నా వెంకటలక్ష్మి, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని బోయలపల్లి గ్రామ వార్డు సచివాలయంలో శుక్రవారం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రంలో ప్రజలు పాల్గొని వినియోగించుకోవాలని ఆయన కోరారు. సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని నూతలపాడులో తెలుగు యువత నాయకులతో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు శుక్రవారం చర్చించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగు యువనాయకులు గ్రంథి వెంకటరమణ తదితర నాయకులతో చర్చించారు. అనంతరం మండల కేంద్రమైన పర్చూరులో టిడిపి కార్యకర్త ఈసూబ్ వలి తల్లి కరీమున్ పాముకాటుతో గురై పర్చూరు ఆసుపత్రిలో చికిత్స



పర్చూరులో పాముకాటుకు గురైన కరీమున్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

చేయించుకుంటున్న కరీమున్‌ను పరామర్శించారు. వైద్యశాల వైద్యులతో, పనులు చేసే కూలీలతో మాట్లాడారు. తదుపరి అన్నంభొట్లవారిపాలేనికి చెందిన నాయకులు అనారోగ్యంతో ఉన్న మల్లిఖార్జునరావును పరామర్శించారు. ఏదుబాడు మాజీ సర్పంచ్ భద్రయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కోడూరి శేషబ్రహ్మాచారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్, వైద్యులు, నాయకులు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యం

ఉద్యోగాలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, (అటానమస్), చీరాల విద్యార్థులు రేస్ రీసెర్చ్ అసోసియేట్స్ అండ్ కన్సెల్టెంట్స్ ఆఫ్ ఇంజినీరింగ్) కంపెనీకు 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రేస్ కంపెనీ (రీసెర్చ్ అసోసియేట్స్ అండ్ కన్సెల్టెంట్స్ ఆఫ్ ఇంజినీరింగ్)ని హైదరాబాద్‌లో స్థాపించారు. 2023వ సంవత్సరంలో ఎంబిఎ, ఎంసిఎ పూర్తి కాబోయే విద్యార్థులకు క్యాంపెన్ మేనేజరు ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో భాగంగా మొదటగా గ్రూప్ డిస్కషన్లో 96 మంది పాల్గొనగా, అందులో హెచ్‌ఆర్ ఇంటర్వ్యూకు 36 మంది అర్హత సాధించగా, అందులో 10 మంది (ఎంబిఎ - ఏడుగురు, ఎంసిఎ - ముగ్గురు) విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థినికి రూ.3 లక్షల వార్షిక వేతనం, ఇతర అలవెన్సులు లభిస్తాయని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. రేస్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇమ్మానుయేల్, ఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ సి హరికిషన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఉపకారానికి అపకారమా?

'రాజా' ఆరోపణలను ఖండించిన 'వక్కలగడ్డ'

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న వక్కలగడ్డ మల్లికార్జునరావు

మార్కాపురం పట్టణానికి చెందిన ఇనుప కొట్టు రాజాగా పిలవబడుతున్న వేమా రాజేంద్రబాబు భారీగా అప్పులు చేశాడని, ఆయనకున్న ఆస్తిని అమ్మి అప్పు ఇచ్చిన వారితో ఎలాగైనా పంచాయతీ చేసి సమస్య నుంచి బయటపడేయాలని తమను ప్రాధేయపడగా బొగ్గరపు శేషగిరిరావుతో పాటు తాను కూడా పెద్దమనిషిగా వ్యవహరించామని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు పేర్కొన్నారు. వేమా రాజేంద్రబాబు ఆరోపణలపై వక్కలగడ్డ మల్లికార్జునరావు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖండించారు. తాము పెద్ద మనుషులుగా ఆర్థికంగా దెబ్బతిన్న రాజాకు ఉపకారం చేద్దామని పంచాయతీని నెత్తిన పెట్టుకున్నామని, తీరా అది కాస్తా తామేదో అపకారం చేశామని ఆరోపించడం సరికాదని అన్నారు. రాజాకు పట్టణానికి చెందిన బొగ్గరపు వెంకటరమణ వద్ద నుంచి రావాల్సిన పైకం కూడా కొంత వసూలు చేసి ఇచ్చినట్లు తెలిపారు. బొగ్గరపు శేషగిరిరావు పేరుతో కమలా కళాశాల వద్ద గల స్థలం, గురిజేపల్లి వద్ద గల భూమిని స్వాధీనపు ఖరారు రాశారన్నారు. వీటితో పాటు అప్పులు చిట్టా కూడా తమకు అప్పగించారన్నారు. రాజాకు సంబంధించిన రూ.25 లక్షలు తనవద్ద ఉన్నాయని, స్థిరాస్తులను సొమ్ము చేసుకుని అప్పుల పంచాయతీ సెటిల్ అయ్యేలా చూడాలని పదేపదే కోరడం జరిగిందన్నారు. తమకు తెలియకుండా వేమా రాజేంద్రబాబు తన సోదరుడు పార్థసారథితో కలిసి కొంత భూమిని అమ్ముకుని రూ. కోటి మేర సొమ్ము చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో అప్పులు ఇచ్చిన వారికి ఎలా న్యాయం చేయాలో అర్థం కాక... రాజాకు అప్పులు ఇచ్చిన వారంతా తమపై ఒత్తిడి చేశారని అన్నారు. పైగా తాను రూ.5 కోట్లు ఇవ్వాలని ఆరోపించడం సరికాదన్నారు. తనవద్ద ఉంచిన రూ.25 లక్షలకు వడ్డీతో చెల్లిస్తానన్నారు. తనపై తప్పుడు ప్రచారం వాట్సప్‌లు, సోషల్ మీడియా ద్వారా చేస్తే సహించేది లేదన్నారు. తనకు కొందరు గిట్టనివారు ఉన్నారన్నారు. నిజాయితీగా వ్యాపారం చేసుకుంటున్న తమపై బురద జల్లడం సరికాదన్నారు. ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే తాను పరువు నష్టం దావా వేయాల్సి ఉందని హెచ్చరించారు. అప్పులు చేసి ఎక్కడో ఉన్న రాజా మార్కాపురం వచ్చి బాకీదారులకు న్యాయం చేయాలన్నారు.



వాటర్ ప్లాంట్లను తనిఖీ చేస్తున్న విజిలెన్సు అధికారులు

వాటర్ ప్లాంట్‌లపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణ, మండల వ్యాప్తంగా ఉన్న పలు వాటర్ ప్లాంట్‌లపై శుక్రవారం విజిలెన్సు దాడులు జరిగాయి. డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేశారు. బ్లూఫాగ్ బ్రాండ్‌కు సంబంధించిన అనుమతులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ, జీఎస్‌టీ, బీఐసీ, ఐఎస్‌టి, లేబర్ లైసెన్సులు లేని నవ్య భారతి చారిటబుల్ ట్రస్ట్, జగన్నాథ స్వామి వాటర్ ప్లాంట్, తౌపిక్ వాటర్ ప్లాంట్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్, బండారు సుబ్బారావు వాటర్ ప్లాంట్, ఏకలవ్య నగర్‌లోని జగదీశ్వరి వాటర్ ప్లాంట్, అమ్మవారిపల్లెలోని తన్నయ్ పేకేజీ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌లను సీజ్ చేసి వాటర్ శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తే సెక్షన్ 133 (1)(డి) ప్రకారం సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉండాలని భర్తిపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి తాత సాయి పవన్ కుమార్ అన్నారు. భర్తిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌డీ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలు చేస్తున్నారో లేదో పరిశీలించడంతో పాటు పిల్లలతో కలిసి భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పిల్లలు, గర్భిణులు, బాలింతల హాజరు, వారికి ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, సంపూర్ణ పోషణ కిట్లు అందుతున్నాయో లేదో తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం: ఎంపిపి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కల్లు తీస్తూ ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి పడి మరణించినా, శాశ్వత అంగవైకల్యం బారినపడినా ఆయా కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మిక భరోసా పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటామని తెలిపారు. కల్లు గీత కార్మికులు ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి పడి మరణించిన వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించిందని చెప్పారు. చెట్టుపై నుంచి పడి శాశ్వత అంగవైకల్యం బారినపడే కల్లుగీత కార్మికులకు కూడా రూ.10 లక్షల పరిహారం అందిస్తారని తెలిపారు. ఇందులో రూ.5 లక్షలు కార్మిక శాఖ ఇస్తుండగా మరో రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా రూపంలో అందిస్తున్నట్లు వివరించారు. కల్లు తీస్తూ ప్రమాదవశాత్తూ అంగవైకల్యం బారిన పడినవారు దరఖాస్తు చేసుకుంటే ఎక్సైజ్ శాఖ నిబంధనలకు అనుగుణంగా వైకల్యం సర్టిఫికెట్లు జారీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహనరెడ్డి ప్రకటించిన రాష్ట్ర కల్లు గీత విధానం 2022 నుంచి 2027 ప్రకారం ఈ పరిహారాన్ని ఎక్సైజ్ శాఖ ప్రకటించిందన్నారు.

కల్లు గీత కార్మికులకు నిజమైన భరోసా..

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన 'వైఎస్సార్ గీత కార్మిక భరోసా' పథకం రాష్ట్రంలోని గీత కార్మిక కుటుంబాలకు అండగా నిలవనుందని తెలిపారు. రాష్ట్రంలో 95,245 కుటుంబాలు కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-అద్దంకి



మృతి చెందిన బంగారు రాజు

ఆటో అదుపుతప్పి యువకుడు కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం అద్దంకి-సింగరకొండ రోడ్‌లో జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బంగారు రాజు స్థానిక ఒక మెస్సులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సింగరకొండ నుంచి ఆటోలో వస్తున్న సమయంలో అతివేగంగా నడుపుతున్న ఆటో అదుపుతప్పి మధ్యలోని ఇనుప గ్రిల్స్‌ను ఢీకొనడంతో బంగార్రాజు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న స్థానిక సీఐ రాజమోహనరావు, ఎస్ఐ సమందర్ వలి ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



వర్మికంపోస్టు యూనిట్‌ను పరిశీలిస్తున్న డిపిఒ

సర్వేను వేగవంతం చేయండి: డీపీవో

ప్రజాశక్తి-బల్లికురవ

గ్రామాలలో నిర్వహించే సర్వేను వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శంకర నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేమవరం, పెద్ద అంబడిపూడి గ్రామాలను ఆయన పరిశీలించారు. సమిత్వ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేమవరం గ్రామంలో సర్వేను సక్రమంగా వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్‌ని ఆదేశించారు. అంబడిపూడిలో వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి పెంచాలని పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌ను ఆదేశించారు. ఆయన వెంట డిఎల్‌పిఓ రాజేష్, ఈఓఆర్డీ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బండ్ల బాపయ్య హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లెక్కలు, ఫిజికల్ సైన్స్, సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం ఉచితంగా అందించారు. అసోసియేషన్ సభ్యుడు, పూర్వ విద్యార్థి అయిన కీర్తిశేషులు పింజల భాస్కర్ (ఎపిఎస్‌పిడిసిఎల్ ఎడిఇ) జ్ఞాపకార్థం వారి సతీమణి పింజల అనురాధ ఆర్థిక సహాయం చేశారు. అనురాధ మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బొడ్డు శివయ్య, జనరల్ సెక్రటరీ గుగ్గిలం శ్రీహరి, సభ్యులు వైకెవి సోమరాజు, బొడ్డు హేమంత్, పి సుధాకర్ రెడ్డి, బుద్ధి రవి, బుద్ధి శ్రీను, బొగ్గుల శ్రీనివాసరావు, డాక్టర్ మధు, దేవన దుర్గేష్, బిబిహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, ఉపాధ్యాయులు దక్షిణామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

దోర్నాల మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి గుమ్మ పద్మజ అధ్యక్షతన శనివారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ' నాసర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు. హాజరుకాని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్ని హెచ్చరించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఫెన్సింగ్ పోటీల్లో 'హైవెండ్' విద్యార్థికి కాంస్యం

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలంలోని హైవెండ్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఎస్ ధర్మేంద్ర పోతురాజురెడ్డి కాంస్య పతకం సాధించాడని డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహిచిన అభినందన సభలో చాందిని మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి 19 వరకు కర్నూలులో నిర్వహించిన 66వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని ఎస్ ధర్మేంద్ర పోతురాజురెడ్డి కాంస్య పతకం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్ గోపి చంద్‌ను యాజమాన్యం వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి ఏసోబు, చైర్మన్ పెద మల్లు ఉదయ చంద్రరావు, ఉపాధ్యాయులు బాషా, మణిబాబు, హారిక, లత, అనిత, లక్ష్మి, లక్ష్మి లీలావతి పాల్గొన్నారు.


పరీక్షకు హాజరైన విద్యార్థులు

ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్ష

ప్రజాశక్తి-పంగులూరు

ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్షకు 201 మంది విద్యార్థులు హాజరైనట్లు అజిత్‌కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ తెలిపారు. ఈ పరీక్ష మండలంలోని చందలూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ మోడల్ పరీక్షకు పంగులూరు, కొరిశపాడు, ఇంకొల్లు మండలాలలోని 17 పాఠశాలల నుంచి 201 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షను ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించినట్టు తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థులు వారి సామర్థ్యం తెలుసుకోవటంతో పాటు, ఫిబ్రవరి 4వ తేదీన జరిగే తుది పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పరీక్ష ఫలితాలు శనివారం వెల్లడిస్తామని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు స్నాక్స్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా భోజన వసతి కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి, పాఠశాల హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు, ఎస్ఎంసి చైర్మన్ ముగ్గు కీర్తిశ్రీ, రామకృష్ణ మిషన్ గుంటూరు శాఖ ప్రతినిధి అల్లం మస్తాన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఇంకొల్లులో ఎన్‌సిసి పరీక్ష రాస్తున్న విద్యార్థులు

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి అని 23 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ గౌతమ్ సునీల్ పేర్కొన్నారు. ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఎన్‌సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షను ఆయన నిర్వహించారు. 160 మంది పరీక్షకు హాజరైనట్లు ఇంకొల్లు ఎన్‌సిసి ఆఫీసర్ ఎ శ్రీమన్నారాయణ వివరించారు. పరీక్షకు ఇంకొల్లు, ఇడుపులపాడు, పంగులూరు, చందలూరు, పూనూరు, స్వర్ణ, పూసపాడు గ్రామాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.

లోకేష్ పాదయాత్రతో..

జగన్‌రెడ్డి అరాచక పాలన పతనం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

జగన్‌రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ పాదయాత్ర వేదిక కానుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మోసపోయిన యువతలో లోకేష్ యువగళం పాదయాత్రతో ఆత్మస్థైర్యం నింపనున్నదని అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. లోకేష్ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, అందులో భాగంగానే జీవో-1 తెచ్చారని అన్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చినా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా చేయడానికి సుప్రీంలో కేసు వేశారని అన్నారు. ఈరోజు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోలేమని చెప్పడం వైసీపీకి చెంపపెట్టు లాంటిదని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రభంజనం సృష్టించనుందని, పాదయాత్రతో జగన్‌రెడ్డి అరాచక పాలన పతనం ఖాయమని అన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి కరువై యువత భవిష్యత్ ప్రశ్నార్థకరంగా మారిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ పేరుతో లక్షల ఖాళీలు భర్తీచేస్తాం, ప్రతి ఏటా జనవరి మొదటివారంలో నోటిఫికేషన్ ఇస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఆశచూపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో యువతకు అందించిన రూ.3 వేల నిరుద్యోగ భృతినీ కక్షపూరితంగా రద్దు చేశారని గుర్తు చేశారు.



అందుకోసమే నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రతో యువతలో ఆత్మస్థైర్యం నింపి వారికి దిశానిర్దేశం చేయనున్నట్లు వివరించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏ వర్గ ప్రజలూ సంతోషంగా లేరన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతు కుదేలయ్యాడని దుయ్యబట్టారు. మూడున్నరేళ్లలో ఒక్క పరిశ్రమనూ రాష్ట్రానికి తీసుకురాకపోగా జే ట్యాక్స్ వేధింపులతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయారన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రశ్నార్థకమైంది. రాజధాని అమరావతిని చంపేశారని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలిగొండ అటకెక్కిందని అన్నారు. కాగిత పరిశ్రమ జాడలేదని పేర్కొన్నారు. అశాస్త్రీయమైన జిల్లాల విభజన వల్ల రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి నిలిచిపోయింది. జగన్‌రెడ్డి ప్రభుత్వ శాంతిభద్రతల వైఫల్యంతో మహిళలకు రక్షణ కరువైంది. కొండెక్కిన నిత్యావసర ధరలు, పన్నుల మోతతో పేద, మధ్య తరగతి ప్రజల జీవనం భారమైంది. ఈ క్రమంలో ప్రజల్లో భరోసా నింపడంతో పాటు, మొత్తం రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చేందుకు నారా లోకేష్ యువగళం ఒక వేదిక కానుంది. జగన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలను అక్కున చేర్చుకునేందుకు పాదయాత్ర వేదిక అవుతుంది. అన్ని వర్గాల ప్రజల్లో ధైర్యం నింపి భరోసా నింపేందుకు దోహదపడుతుందన్నారు. యువగళం పాదయాత్ర ప్రకటన తర్వాత రాష్ట్ర ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడం శుభ పరిణామని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నుంచి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం కానుందని తెలిపారు. 400 రోజులు, 4,000 వేల కిలోమీటర్లు సాగే ఈ పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు.



ఇంకొల్లులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామారావు

ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఈ నెల 26వ తేదీన బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు పిలుపునిచ్చారు. ఇంకొల్లులో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పర్చూరు, అద్దంకి ప్రాంత కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ర్యాలీకి అద్దంకి, పర్చూరు డివిజన్‌లోని రైతులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. రెండు డివిజన్లలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పంట ధరలకు చట్టబద్ధత కల్పించాలని, నూతన విద్యుత్ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని, బొబ్బ జబ్బులతో చనిపోతున్న పశువుల యజమానులకు నష్ట పరిహారం ఇప్పించాలని సమావేశంలో తీర్మానించారు.



ప్రజలతో మాట్లాడతున్న ఎంపి మోపిదేవి వెంకటరమణారావు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట: మోపిదేవి

ప్రజాశక్తి-నిజాంపట్నం

ప్రజా సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లపట్ల గ్రామంలో సర్పంచ్ గంగుల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో రెండోరోజు నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొని గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు. కులం, మతం పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఎక్కడ అవినీతికి ఎక్కడ తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా నవరత్నాలను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారని చెప్పారు. అనంతరం పలపట్ల గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సచివాలయం భవనం నిర్మాణానికి ఎంపీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి హరనాథ్‌బాబు, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి, తహాశీల్దార్ ఎం శిరీష, మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతించం

ఎగ్జామ్స్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ బషీర ● కానిస్టేబుల్ పరీక్ష ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ జనార్దన్

ప్రజాశక్తి-చీరాల

జనవరి 22న జరిగే కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను ఈపురుపాలెం ఎస్ఐ పి జనార్దన్ పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై కళాశాల సిబ్బందితో మాట్లాడారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలి వంటి అంశాలలో పలు సూచనలు చేశారు. బారికేడ్ల ఏర్పాటు, రక్షణ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎగ్జామ్స్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ బషీర మాట్లాడుతూ అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ రాత పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రలలోకి అభ్యర్థులను అనుమతిస్తారన్నారు. పరీక్షా హాలులోకి ప్రవేశించిన అభ్యర్థులు ముందుగా పరీక్షను పూర్తి చేసినప్పటికీ మధ్యాహ్నం ఒంటిగంట వరకూ హాలులోనే ఉండాలన్నారు. ప్రతి అభ్యర్థీ హాల్ టికెట్, గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలని చెప్పారు. క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపుతామని అన్నారు. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు కేంద్రాలలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శ్రీకాంత్, ఎఓ ఫణి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


ఈపూరుపాలెం పరీక్ష కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ జనార్దన్

అట్టహాసంగా 'దామచర్ల' జన్మదిన వేడుకలు

- ఒంగోలులో భారీ కార్ల ర్యాలీ

- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

భారీ కేకులు, గజ మాలలు, టిడిపి నేతల ఆనందోత్సాహాల నడుమ మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు జన్మదిన వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. దీంతో ఎన్‌టిఆర్ భవన్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. తొలుత దామచర్ల దంపతులు వల్లూరమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టంగుటూరు గ్రామంలోని అంగాల పరమేశ్వరమ్మతల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. టంగుటూరులో తన తల్లిదండ్రుల ఆశీర్వదం తీసుకొని కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలో దామచర్ల అభిమానులు భారీ కార్ల ర్యాలీ చేపట్టారు. 47వ డివిజన్ అధ్యక్షుడు సుబ్బారావు భారీ గజమాలతో దామచర్ల జనార్ధన్‌రావు దంపతులకు స్వాగతం పలికారు.ఎన్‌టిఆర్ భవన్‌లో కార్యకర్తలు పార్టీ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన కేకును దామచర్ల దంపతులు కోసి పంపిణీ చేశారు. దామచర్ల జనార్ధన్‌రావుకు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డిబివి.స్వామి, కందుకూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పాలపర్తి డేవిడ్ రాజ్, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణ్యం, పమిడి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, వైవి.సుబ్బారావు, టివి శ్రీరామమూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



తోపుడు బండ్లు అందజేస్తున్న దామచర్ల జనార్ధన్


వల్లూరమ్మ దేవాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న దామచర్ల


దామచర్లను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నాయకులు

తోపుడు బండ్లు పంపిణీ

డిజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని 9 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను దామచర్ల జనార్ధన్‌రావు, నాగసత్యలత దంపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేడికొండ మోహన్‌రావు, వలివర్తి శేషం రాజు, పొణకల అనిల్ కుమార్, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు పత్తిపాటి రవీంద్రనాథ్, టిడిపి ఒంగోలు మండల అధ్యక్షులు నలమోతు గంగాధర్, టిడిపి నాయకులు గుమ్మళ్ళ సుబ్బారావు, పంగులూరి శ్రీకాంత్ బాబు, పోలవరపు సురేష్ బాబు, పాలపర్తి లక్ష్మీనారాయణ, పోకూరి శ్రీనివాసరావు, కూనంనేని రమేష్, ఓం ప్రకాష్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు రావుల పద్మజ ఆర్ల వెంకటరత్నం, టి.అనంతమ్మ, నాళం నరసమ్మ, కె.కుసుమకుమారి, పసుపులేటి సునీత, ఒంగోలు అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు కొక్కిలిగడ్డ లక్ష్మి, కార్యదర్శి దాసరి సునీత, దొండపాటి అనూష, ముదుసు తులసి, గుర్రం వరలక్ష్మి, షేక్ జాన్‌బీ, షేక్ ఆరిఫా, టిడిపి ఒంగోలు నియోజకవర్గ నూర్‌బాషా సంఘ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి, టిడిపి పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి బోను దుర్గ పాల్గొన్నారు. **పొదిలి :** టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను గునుపూడి భాస్కర్ , టిడిపి నాయకులుకట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముప్పరాజు శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నార్నె మాధవిలత, టిడిపి గ్రామ అధ్యక్షుడు, బొడ్డు శంకర్ ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, టిడిపి బాపట్ల పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణస్వామి చౌదరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్ బాబు పాల్గొన్నారు. **టంగుటూరు :** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నాగ సత్యలత దంపతులు వల్లూరమ్మను శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టినరోజు సందర్భంగా వల్లూరమ్మ దేవస్థానానికి విచ్చేసిన జనార్ధన్‌రావుకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతంపలికారు. గజమాలతో జనార్ధన్‌రావు దంపతులను సత్కరించారు. అనంతరం పుట్టిన రోజు కేకును కత్తిరించి కార్యకర్తలకు పంచిపెట్టారు. జనార్ధన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూరారెడ్డిపాలెం ఉపసర్పంచి మొలకలపల్లి కోటేశ్వరరావు, వల్లూరు గ్రామ టిడిపి కన్వీనర్ బొజ్జా శ్రీనివాసులు, టిడిపి నాయకులు రామా గోపి, పొనుగోటి పవన్ కుమార్, అన్నంగి వంశీకష్ణ, అంగిరేకుల ప్రసాద్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కామని విజయకుమార్, కామని నాగశ్రీను, కామని వెంకట్రావు, కామని శ్రీను తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ఎమ్మెల్యేకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

గడప గడపూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 110 రోజులలో 55 సచివాలయాలు, 50వేల గడపలను సందర్శించిన ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకం బాబును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి అభినందించారు. మండలంలోని పులికొండ గ్రామంలో గడప గడపూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోనరెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకరబాబును సత్కరించి భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి ,నాగులుప్పలపాడు మండల వైసిపి నాయకులు కరణం రమేష్‌బాబు, మహేశ్వరరావు,సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో కృతి పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త కుమ్మరిపాలెంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కృతి పౌండేషన్ చైర్మన్ ఎవి.అశ్విని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొంటారని తెలిపారు. వైద్యశిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇసిజి,షుగర్, బిపి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి జగనన్న లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శుక్రవారం సందర్శించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.అధికారులు వద్ద నుంచి పూర్తి స్థాయిలో సమాచారం లేకపోవడంతో కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశాడు. జగనన్న కాలనీ లేఅవుట్ వద్ద నీరు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నామని, గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయలేక పోతున్నామని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసు కొచ్చారు. అయితే ఆ సమయంలో కమిషనర్ అందుబాటులో లేరు. డ్వాక్రా గ్రూపులకు సంబధించిన అధికారులకు కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు. తాను సూచించిన విధంగా పనులు చేపట్టక పోతే ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.

నీటి సమస్యలను పరిష్కరించాలని వేడుకోలు

తాము తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని విరాట్ నగర్ వాసులు కలెక్టర్ ఎదుట వాపోయారు. గత పది సంవత్సరాలుగా తాగు, వాడకం నీటి కోసం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. నీటి సమస్య పరిష్కస్తారమని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎంపిడిఒగా రాఘవేంద్ర

సంతనూతలపాడు రూరల్ : సంతనూతలపాడు ఎంపిడిఒగా రాఘవేంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎంపిడిఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ రాఘవేంద్ర మాట్లాడుతూ మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.


హెచ్‌ఎంకు నగదు బహుమతుల చెక్కునుఅందజేస్తున్న దశ్యం

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు మన ఊరు ట్రస్ట్ ఆలకూరపాడు వారి ఆధ్వర్యంలో నగదు బహుమతులు శుక్రవారం అంద జేశారు. ఈ సందర్భంగా దాత ఎన్నారై నార్నె శ్రీనివాసులు ప్రతినిధులు నార్నె రామారావు, ఆలం రామారావులు మన ఊరు ట్రస్ట్ కార్యకలాపాల గురించి వివరించారు. అనంతరం 2021- 22 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మీసాల వినయ్ కుమార్‌కు ప్రథమ బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ, తతీయ బహుమతులు సాధించిన ఏకా వెంకట గణేష్, వై వీణాకుమారికి రూ.15వేలు, రూ.10వేలు, ఆర్థిక సహాయాన్ని నాయకులు చిడిపోతు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. మొదటి బహుమతి సాధించిన వినయ్‌కుమార్‌కు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు మరో రూ.50 వేలు ఇవ్వనున్నట్లు దాత ప్రకటించారు. విద్యార్థులు మార్కులు సాధించేలా కషి చేసిన ఉపాధ్యాయుడు పి సత్యసుధాకర్‌కు రూ.5116 అందజేశారు. సత్యసుధాకర్ ఆ నగదును తిరిగి పాఠశాల అభివద్ధికే వినియోగించాలని హెచ్‌ఎం కె.మహాలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చీకటి విక్రమ్, గ్రామ సర్పంచి బిళ్ళా ఝాన్సీరాణి, బడుగు వేణు, మన్నం ప్రసాద్, ఆలం రామారావు, ఉపాధ్యాయులు ముప్పరాజు సురేష్, దామచర్ల శ్రీధర్‌బాబు, కె.శ్రీరామమూర్తి, బివి.శివప్రసాద్, పి.జ్యోతి, డి.భూషణ్‌రావు, ఎం.సుబ్బారావు ఉపాధ్యాయచులు తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నియంత్రణకు చర్యలు

దర్శి : నాటు సారా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఒంగోలు ఎస్ఇబి సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య తెలిపారు. దర్శి ఎస్ఇబి స్టేషన్‌ను ఆవులయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది పనితీరును సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆవులయ్య మాట్లాడుతూ పరివర్తన-1, పరివర్తన-2 కార్యక్రమాల ద్వారా జిల్లాలో సారా లేకుండా చేస్తామన్నారు. దరిశి స్టేషన్‌లో 2022లో 17 మాత్రమే సారా కేసులు నమోదైనట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పి, అడిషినల్ ఎస్‌పి ఆధ్వర్యంలో ఎస్ఇబి, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి సిఐ సుందరరామయ్య, ఎస్ఐ ఎం. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన జోయాలుక్కాస్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


సిఎంతో జోయా లుక్కాస్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కంది రవిశంకర్, జోయాలుక్కాస్ చైర్మన్ జోయాలుక్కాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. సిఎంకు జోయాలుక్కాస్‌ను కంది రవిశంకర్ పరిచయం చేశారు. రాష్ట్రంలో గోల్డ్ మాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పనున్నట్లు జోయాలుక్కాస్ ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్ళారు. యూనిట్ ఏర్పాటుతో ఎంతమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయనే వివరాలను సిఎం జగన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కంది సాయినాథ్, జోయాలుక్కాస్ సిఒఒ హెన్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఆరో అదనపు జిల్లా జడ్జి రాజా వెంకటాద్రి

ప్రజాశక్తి-మార్కాపురం

న్యాయవాద వృత్తి ఒత్తిడితో కూడుకున్నదని, న్యాయ వాదులందరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి రాజా వెంకటాద్రి పేర్కొన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్– మండల న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలులోని కిమ్స్ హాస్పటల్ సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా అదనపు జడ్జి రాజా వెంకటాద్రి ప్రారంభించి మాట్లాడారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు, కక్షిదారులు 200 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రమేష్ నాయుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ, కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రామాంజనేయులు, పిఆర్ఓ ప్రభాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంది వెంకట నారాయణరెడ్డి, భూపని కాశయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్జి రాజా వెంకటాద్రి

రహదారి భద్రత అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రహదారి భద్రత అందరి బాధ్యతని కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా వాకతన్ ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ వరకూ కొనసాగింది. అనంతరం మానవహారం చేపట్టారు. రహదారి భద్రత నియమాలను పాటిస్తామని డ్రైవర్లు, డీలర్లతో ప్రమాణం చేశారు. అనంతరం పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ బి.శ్రీకృష్ణ, ఎఎస్పి నాగేశ్వరరావు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసరావు, ఎంవిఐలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **దర్శి :** రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంవిఐ రవికుమార్ తెలిపారు. 34వ జాతీయ రహదారి భద్రతావారోత్సవాలు సందర్భంగా వాహనచోదకులతో ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డ్రైవింగ్ చేసేవారు సీటుబెల్ట్ ధరించాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణశాఖ సిబ్బంది, వాహనచోదకులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

విఆర్‌ఎలకు రూ.21వేల వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం రూ.21 వేలు ఇచ్చి పేస్కేల్ అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రాయల మాలకొండయ్య డిమాండ్ చేశారు.తహశీల్దారు కార్యాలయ ఆవరణలో గ్రామ సేవకుల సమావేశం బాలయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల మాలకొండయ్య మాట్లాడుతూ నామినీలుగా పని చేస్తున్న వారిని విఆర్ఎలుగా నియమించాలన్నారు. డిఎను వేతనం నుంచి మినహాయించటాన్ని విరమించుకోవాలన్నారు. అర్హులైన విఆర్ఎలకు విఆర్ఒలుగా ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకు రెవెన్యూశాఖ తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు మొరబోయిన అంకయ్య, కార్యదర్శి స్రవంతి, సభ్యులు ఇజ్రాయిల్, పోలయ్య, ప్రకాశం, అంజయ్య, మాబు, చెన్నమ్మ, కుమారి, ప్రభాకర్, తిరుపతయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయల మాలకొండయ్య



డాక్టర్ బసవయ్యను సన్మానిస్తున్న మెప్మా పీడీ రవికుమార్

డాక్టర్ బసవయ్యకు సన్మానం

దర్శి : మండల పరిధిలోని బొట్లపాలెం పశువైద్య శాఖలో పనిచేస్తున్న డాక్టరు బసవయ్యకు జాతీయ స్థాయి అవార్డు రావడం అభినంద నీయ మని మెప్మా పీడీ రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధశాఖ అధికారులతో ఎంపిడిఒ కె. కుసుమకుమారి అధ్యక్షతన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం బసవయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీ డాక్టరు పురుషోత్తమరాజు, ఎంఇఒ కె. రఘురామయ్య, ఎపిఒ కళ్యాణి, ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు, ఎఇ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి

ప్రజాశక్తి -సంతనూతలపాడు రూరల్

విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాల, మండలం, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిప్యూటీ డిఇఒ అనిత రాజ్ తెలిపారు. స్థానిక ఎస్ఎస్‌కెపిఎం హైస్కూల్లో జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్– బాలికల హ్యాండ్ బాల్ క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి తమ తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, పాఠశాల హెచ్‌ఎం పి రామారావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుబ్బారావు, పీడీ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ శీనయ్య, స్థానిక పాఠశాల పీడీలు మల్లికరాణి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఎపి స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి మల్లికగర్గ్ శుక్రవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 కేంద్రాలలో ఆదివారం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి అనుమతించనున్నట్లు తెలిపారు. 10 గంటలు దాటి ఒక్కనిమిషమైన అనుమతి ఉండదని తెలిపారు. అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, బ్లూటూత్, డిజిటల్ వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు లాంటి వస్తువులను అనుమతించబడదని తెలిపారు. పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల ఉన్న జెరాక్స్ షాపులను మూసివేయాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకేంద్రాలకు వద్ద వెళ్లేందుకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

కార్మికులకు యూనిఫాం అందజేత

దొనకొండ : దొనపంచాయతీలో పరిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సర్పంచి కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్ ఆధ్వర్యంలో కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి చేతుల మీదుగా యూనిఫాం శుక్రవారం అందజేశారు. పంచాయతీని పరిశుభ్రంగా ఉండేలా అహర్నిశలు శ్రమిస్తూ పని చేస్తున్న కార్మికులకు ప్రత్యేక దుస్తులు ఎంతో అవసరమని, అందులో భాగంగా వారి పని విధానానికి అనువుగా ఉండే దుస్తులు అందజేసినట్లు సర్పంచి తెలిపారు. కార్మికులకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సర్పంచి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

దొనకొండ : దొనకొండ పంచాయతీ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను మార్కాపురం క్లస్టర్ ఏపీడీ చాట్ల రాజారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు సమయ పాలన పాటించి కొలతల మేరకు పని చేయాలన్నారు. రోజు వారీ వేతనం రూ.250 వచ్చేలా పని చేయాలని తెలిపారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎపిఒ దేవయ్యను ఆదేశించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సిబ్బందికి, కూలీలకు రాజారావు సూచించారు.

శ్రీధర్‌కు సన్మానం

వెలిగండ్ల : వెలిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెరుగు శ్రీధర్‌కు ఎంపిహెచ్ఇఒగా ఉద్యోగోన్నతి పొందాడు. పామూరు మండల బొట్లగూడూరు ప్రాథమిక వైద్యశాలకు ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌కు వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు.

ఆధార్ కేంద్రాల్లో పరిశీలన

కొండపి : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటు ఉండి మెరుగైన సేవలు అందించాలని డిఎల్‌డిఒ ఉషారాణి తెలిపారు. మండల పరిధిలోని చోడవరం, ఇలవర సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్, మీసేవా కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అన్ని సేవలను ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య ,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారుకు సన్మానం

గిద్దలూరు : తహశీల్దారుగా రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది కొనియాడారు. గిద్దలూరు తహశీల్దారు రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు నెల్లూరు జిల్లా తెలుగు గంగా ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోన్నతి లభించింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది రాజారమేష్‌ను శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు ప్రసాద్ , జె.వెంకటయ్య, రెవెన్యూ అధికారులు వైపి. రంగయ్య,అరిగెల వెంకట రామయ్య, అచ్చయ్య, మహనంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి -సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని కొనగాని వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చీమకుర్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ హరిణి తిరుపతి రెడ్డి, పాఠశాల పూర్వఉపాధ్యాయుడు అన్నమనేని రత్నాకర్ సహకారంతో శుక్రవారం మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి కొలకలూరి వినయ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. అదేవిధంగా రోజ్ స్టడీ సర్కిల్ ట్యూషన్ సెంటర్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపల్, సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్ విజ్ఞప్తి మేరకు ఆర్మీ ఉద్యోగి కొలకలూరి వినయ్ సోషల్ స్టడీ మెటీరియల్ ఆయన తండ్రి కొలకలూరి సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ తెలగతోటి శామ్యూల్, తమ్ములూరి సుబ్బారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులతో సమావేశం

ప్రజాశక్తి -ముద్దిపాడు

జగనన్న కాలనీల లేఅవుట్ల లబ్ధిదారులు ఉగాది నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని మండల ప్రత్యేక అధికారి ఝాన్సీరాణి తెలిపారు. మండల పరిధిలోని గుండ్లపల్లి పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఎఇ హేమలత, సర్పంచి ఆంజనేయులు, పిఆర్ ఎఇ సునీల్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-దర్శి

దర్శి నగరపంచాయతీలోని 5వ వార్డు చౌటపాలెం రోడ్‌లోని సినిమా హాలు సెంటర్‌లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు ఇంటింటికీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాపారావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో వైసిపి పోవాలని, సైకిల్ గెలవాలన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, వైస్‌చైర్మన్లు స్టీవెన్, కోటయ్య, నాయకులు తిరుపతిరావు, రామయ్య పాల్గొన్నారు.

పోలీసులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-కొండపి

పెండింగ్ కేసులు తగ్గించేందుకు కృషి చేసిన కొండపిపోలీసు స్టేషన్‌కు చెందిన నలుగురు సిబ్బంది ఎస్‌పి మల్లిక గర్గ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సిఐ మాతంగి శ్రీనివాసరావు, ఎస్ఐ కె.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఉదయ్‌కుమార్, కోర్టు కానిస్టేబుల్ షేక్ జిలాని బాషా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

అభివృద్ధికి నోచని రహదారులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితులకు ఒరిగేదేమీ కనిపించటం లేదు. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ పంచాయతీలోని వెంకట్రాజు నగర్, తూర్పుపాలెం దళిత వాడల నుంచి రేపల్లె వెళ్లేందుకు ప్రధాన మార్గం వెంకట్రాజు నగర్ పేటరు రహదారి సుమారు రెండు కిలోమీటర్లు ఉన్నా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదు. ఏళ్లతరబడి గుంతలమయంగా ఉంటూ ఇరువైపులా పిచ్చి కంప పెరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇటు ఓలేరు నుంచి గాని లేక పెనుముడి నుంచి గాని ప్రయాణించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు దళితవాడలతో పాటు ఓలేరు పల్లెపాలెం ప్రజలు కూడా ఈ



పేటేరు వెంకట్రాజు నగర్ రహదారి

రహదారి నుంచే ప్రయాణించాల్సి ఉంది. ఓలేరు పరిధిలోని ఈ మూడు గ్రామాలలో సుమారు 15 వందల మందికి పైగా ప్రజలు ఉన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి మార్గంలో తూర్పుపాలెం, వెంకటారాజునగర్‌లకు చెందిన పేదల నివేశన స్థలాలు, గృహ నిర్మాణాలు జరిగి అర కిలోమీటర్ వరకు నివాస గృహాలు ఉన్నాయి. ఈ రహదారిని అభివృద్ధిపర్చాలని ఎన్నిమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. జిల్లా పరిషత్ ఆధీనంలో ఉన్న ఈ రహదారి గురించి జిల్లా సమావేశంలో ప్రస్తావించాలని జెడ్పిటిసిని కోరినా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దళితులకు అవసరమైన ఈ రహదారి పట్ల వివక్షను విడనాడి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

టిడిపివారు పద్ధతి మార్చుకోవాలి: ఆమంచి

ప్రజాశక్తి-పర్చూరు

చంద్రబాబునాయుడు, ఆయన పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోవాలని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. శుక్రవారం నాడు పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో సదుద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ వ్యవస్థ గురించి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, అతని తనయుడు లోకేష్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండ గట్టారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు మంచి సేవ చేయడానికి అవకాశం వచ్చిందని కృష్ణమోహన్ అన్నారు. అలాంటి వాలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని సూచించారు. మళ్లీ ఎన్నికలు జరిగితే వైసిపి అధికారంలోకి వస్తుందని కృష్ణమోహన్ జోస్యం చెప్పారు. కరోనా టైంలో ఇల్లు విడిచి బయటకు రాని తండ్రీ కొడుకులు ఇప్పుడు విమర్శించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒకవేళ టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను రద్దుచేసి గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీ పెడతామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని సవాల్ విసిరారు. కేవలం 5000 రూపాయల గౌరవ వేతనంతో ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన వాలంటీర్లపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అనంతరం నియోజకవర్గాల్లో ఉన్న వివిధ మండలాల పార్టీ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మండల కన్వీనర్ కటారి అప్పారావు, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఇంకొల్లు మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకర్, కారంచేడు మండల పార్టీ కన్వీనర్ దండ చౌదరి బాబు, యద్దనపూడి మండల కన్వీనర్ ఎస్ వెంకటప్పయ్య, పర్చూరు ఎంపీపీ మేక ఆనంద్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ఓర్వలేకే అసత్య ప్రచారాలు

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చీరాల

వైసిపి ప్రభుత్వంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల అందరికీ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ సిఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. ఈ అభివృద్ధి పాలనను ఓర్వలేకే కొందరు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీఎం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా వారికి అందుబాటులో ఉండి ప్రభుత్వం అనేక సేవలు అందించిందని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి నెల నేరుగా లబ్దిదారుడికి పింఛను సక్రమంగా అందుతుందని, వాలంటీర్ వ్యవస్థను కూడా తప్పుదోవ పట్టిస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, రాబోయే రోజుల్లో చంద్రబాబు, జనసేన పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్‌లు బొనిగల జైసన్‌బాబు, రామసుబ్బులు, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వాహనదారులు తప్పనిసరిగా అన్ని పత్రాలు కలిగి ఉండాలని బాపట్ల పట్టణ ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణం చీరాల రోడ్ సెంటర్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన పత్రాలను తనిఖీ చేశారు. లైసెన్స్ లేనివారికి, హెల్మెట్ ధరించని వారికి చలానాలు విధించారు. యువకులు ఓవర్ స్పీడ్ వెళ్ల వద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని అన్నారు. అలాగే ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.

24న మండల సమావేశం

ప్రజాశక్తి-సంతమాగులూరు: ఈ నెల 24న మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపిడిఒ కార్యాలయంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ ఎం సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, పశుసంరక్షణ, ప్రజారోగ్యం, విద్య, గృహ నిర్మాణం, వెలుగు, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు తమ నివేదికలతో తప్పక హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

మహిళా జాగృతిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-రేపల్లె

తెలుగు మహిళ విభాగం పిలుపు మేరకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె టిడిపి కార్యాలయంలో మహిళ జాగృతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఎన్‌ఆర్ఐ మహిళా వింగ్ కార్యనిర్వాహక కార్యదర్శి అడుసుమల్లి కృష్ణప్రియ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు తెలుగు మహిళ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చందోలు పృథ్వీలత మాట్లాడుతూ మహిళా జాగృతి ద్వారా తెలుగుదేశం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర



మాట్లాడుతున్న అడుసుమల్లి కృష్ణప్రియ

తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మానం విజేత మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే గుర్తింపు వచ్చిందని, ఆస్తిలో హక్కు, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు, పొదుపు సంఘాల నిర్మాణం ద్వారా ఆర్థికంగా లాభించారని, ప్రతి గ్రామం నుంచి చైతన్యం రావాలని, ఎప్పటికప్పుడు మహిళలు సమాజంలో మార్పులపై అవగాహన తెచ్చుకోవాలని అన్నారు.

పట్టణ మహిళ అధ్యక్షురాలు పొన్నూరు గౌరీ రామ కుమారి అధ్యక్షత వహించగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి దున్నా జయప్రద, జిల్లా కార్యదర్శి పి లక్ష్మీ నరసమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు మాన్యం శివమ్మ, బాపట్ల జిల్లా మహిళా అధికార ప్రతినిధి యలవర్తి లక్ష్మి, కార్యదర్శి కొలుసు స్రవంతి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

డ్రైవర్లకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

34వ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు శుక్రవారం బాపట్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బాపట్ల జిల్లా కార్యాలయం ఆవరణలో ప్రయివేట్ విద్యా సంస్థలు, ఆర్టీసీ, ఆటో డ్రైవర్లకు ఉచితంగా నేత్ర, షుగర్, బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. 200 మందికి ఈ పరీక్షలు నిర్వహించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ, రవాణా శాఖ జిల్లా అధికారి ఎ చంద్రశేఖర్‌రెడ్డి, మోటార్ వాహన తనిఖీ అధికారులు రంగారావు, ప్రసన్న కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-చెరుకుపల్లి

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఈ నెల 21 తేదీన మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్‌టిఎఫ్, (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం మురళీమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి లాజర్ మాట్లాడుతూ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయునిచే ధ్రువీకరణ పత్రం తేవాలని సూచించారు. జాతీయ ఉపకార వేతనం పొందేందుకు నిర్వహించే ఈ పరీక్షకు పోటీ తీవ్రతరంగా ఉంటుందని, విద్యార్థులు అందరూ తమ ప్రతిభను నిరూపించుకొని, ప్రశ్నాపత్రం గురించిన అవగాహన పొందేందుకు ఈ మోడల్ పరీక్ష ఉపయోగపడుతుందని, విద్యార్థులు అందరూ ఈ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్ష సమయంలో సీనియర్ ఉపాధ్యాయులచే అవగాహన, వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.



డిఈఓను సత్కరిస్తున్న ఫ్యాప్టో నాయకులు

బాపట్ల డిఈఓను కలిసిన ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఫ్యాప్టో నాయకులు, ఇతర టీచర్స్ యూనియన్ నాయకులు బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఏర్పాటు చేసిన యూనియన్ లీడర్ల కో ఆర్డినేషన్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఈఓ నాయకులకు జిల్లాలో పాఠశాలల గురించి పలు సూచనలు చేశారు. 10వ తరగతి వారికి ఉపాధ్యాయులు శ్రద్ధతో పాఠాలు బోధించాలి అన్నారు. బాపట్ల జిల్లా పోయినసారి 76 శాతం ఉత్తీర్ణత సాధించిందని, ఈసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ముందుగా ఇటీవల కొత్తగా ఎన్నికైన బాపట్ల జిల్లా ఫ్యాప్టో కమిటీ చైర్మన్ బి శ్రీనివాసరావు, సెక్రెటరీ జనరల్ సురేష్, కోశాధికారి ప్రసాదరావు డిఈఓను శాలువా, పూల బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జే వినయ్ కుమార్, సోషలిజం, శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా శ్రీలత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఎస్.సరళా వందనం బదిలీ అయ్యారు. ఆమెను పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆమె స్థానంలో స్పెషల్ కలెక్టర్‌గా రామిశెట్టి శ్రీలతను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామిశెట్టి శ్రీలత ప్రస్తుతం మహిళలు, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో సంయుక్త సంచాలకులుగా పనిచేస్తున్నారు. గతంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు సెష్పల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఒంగోలులో పనిచేశారు. అదేవిధంగా ఒంగోలు కోనేరు రంగారావు సిఫారసుల కమిటీ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న కె.రమేష్ నాయుడు బదిలీ ఆయ్యారు. ఆయన్ని పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఆయన స్థానంలో జి.మమ్మీ నియమితులయ్యారు. ఒంగోలు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారిగా వివిఎస్.లోకేశ్వరరావును ప్రభుత్వం నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థినులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాకల జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శివాజీ తెలిపారు. కందుకూరు టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో కె.నందిని (జావిలిన్ త్రో), కె.ఝాన్సీ (400 మీటర్ల పరుగు), జి.ఎస్తేరు రాణి (400 మీటర్ల పరుగు), వి.శిరీష (ట్రిపుల్ జంప్) ప్రతిభ చూపి స్కూల్ గేమ్స్ అండర్ -19 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు ఈనెల 22, 23 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

గడప గడపకూలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండల పరిధిలోని మేడపి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుమ్మ చిన్న వీరయ్య, వైసిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, ఉపాధ్యక్షుడు చల్లా యాల్లారెడ్డి, ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి జాన్ పాల్, దేవస్థానం చైర్మన్ పద్మావతి మల్లిఖార్జున రావు, వైసిపి నాయకులు గోపాల్ ఒడ్డి, నల్లూరి నాగేశ్వరరావు, గుర్రం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ పై దాడికి పాల్పడిన

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించి, కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొండపి మండలం ముప్పవరం గ్రామంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సాక్షాత్తు ఢిల్లీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్‌పైనే దాడి జరిగితే, ఇక దేశం లోని మహిళలకు ఎలాంటి భద్రత ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు. ఢిల్లీలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని స్వాతి తన బందంతో తనిఖీలు చేస్తుండగా తాగి ఉన్న ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి అనుచితంగా ప్రవర్తించినట్లు తెలిపారు. కారులో 15 మీటర్ల దూరం వరకూ ఈడ్చుకుంటూ తీసుకు వెళ్ళాడన్నారు. ఈ ఘటన యావత్తు భారతదేశాన్ని ఉలిక్కిపడేలా చేసిందన్నారు.దేశ రాజధాని ఢిల్లీలోనే మహిళా చైర్‌పర్సన్‌కు రక్షణ లేకపోతే ఇక సామాన్య మహిళకు రక్షణ ఎక్కడ నుంచి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ ఒలింపిక్ పతక విజేతలు, అంతర్జాతీయ, జాతీయ క్రీడలలో బంగారు పతకాలు సాధించిన యువతులు ఆటలలో లైంగిక వేధింపులు భరించలేక, కడుపు మండి కేంద్రంపై యుద్ధం ప్రకటించారన్నారు. బహుశా భారత్ లోనే ఇలాంటి దారుణాలు జరుగుతాయేమోనని అంతర్జాతీయ మీడియా కూడా కథనాలు ఇచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. కొండపి మండలం ముప్పవరం గ్రామంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు మాట్లాడుతూ క్రీడారంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు సకాలంలో న్యాయం చేయకపోవటంతోనే ఈ ఘటనలు పున రావతం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా అధ్యక్షులు సయ్యద్ షమీమ్మ, నగర నాయకులు బి.గోవిందమ్మ, జి.కళ్యాణి, ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష కార్య దర్శులు శశాంక్, హేమంత్ పాల్గొన్నారు. **పామూరు :** మహిళలకు రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నా వాటిని అమలు పరచడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని జెవివి నాయకులు కె. శంకర్ తెలిపారు. ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు కోరుతూ స్థానిక సుందరయ్య భవనం సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఢిల్లీ నడిబొడ్డున ఓ మహిళ పై తాగుబోతు దాడికి పాల్పడితే కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆవాజ్ మండల కార్యదర్శి గౌస్‌బాష, ఐద్వా కార్యదర్శి ఖాదరున్నీసా మాట్లాడుతూ మహిళల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు తరువాత వారిని మరిచి పోతున్నారని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ అల్లాభక్షు, మహ దేవయ్య, కాశింసాహెబ్, సిహెచ్.వెంకటేశ్వర్లు, కరిముల్లా, అంజలి, ధనలక్ష్మి, మదారమ్మ, తదితరులు మస్తానమ్మ పాల్గొన్నారు.



ఒంగోలులో మాట్లాడుతుతన్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి



పామూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద దళిత, ప్రజా సంఘాల నిరసన

ప్రజాశక్తి - ఒంఓలు కలెక్టరేట్

దళిత, గిరిజనుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించి, వారికే ఖర్చు చేసేలా పోరాడి సాధించిన ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేసేలా ఆర్డినెన్స్ తేవాలని కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని కోరుతూ కెవిపిఎస్ డిహెచ్ పిఎస్, దళిత, గిరిజన, ప్రజాసంఘ కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్, డి హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఐఎల్‌పి పార్టీ నాయకులు దాసరి సుందరం మాట్లాడుతూ తరతరాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన దళిత గిరిజనులకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఖర్చు చేయించేలా సుదీర్ఘ పోరాటం ద్వారా పోరాడి ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించుకున్నామన్నారు. సంపూర్ణంగా ఉపయోగపడకుండానే 2023 జనవరి 23 నాటికి ఈ చట్టానికి కాల పరిమితి ముగియబోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ ప్లాన్ చట్టం శాశ్వతంగా కొనసాగాలంటే ప్రత్యేక శాసనసభ సమావేశాలు నిర్వహించి వెంటనే ఆర్డినెన్స్‌ను తీసుకురావాలన్నారు. ప్రత్యేక నిధులు కేటాయింపు కోసం చట్టం ఉన్నా పాలకులు దగా చేస్తున్నారన్నారు. చట్టం గడువు ముగిస్తే దళితుల బతుకులు, ఆర్థిక హక్కులను చాపలా చుట్టి చెత్తబుట్టలో పడేస్తారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం శాశ్వతంగా అమలు చేయించుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభమైన ఈ ఉద్యమం కలిసొచ్చే వారందరిని కలుపుకొని మహోద్యమంగా మారుస్తామన్నారు. అణగారిన దళిత గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ సాధన కన్వీనర్ కొప్పోలు సుబ్బారావు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, దళిత సంఘ నాయకులు డిఎల్.రాజు, యరిజర్ల రమేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవాజి రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి. మోజేష్, అత్తంటి శ్రీనివాసరావు, బక్క ఏసురత్నం, బ్రహయ్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు